### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:148

# ప్రత్యక్షత (మొదటి భాగము)

### (Revelation Part -1)

యోహాను 14:21, "నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొను వాడే నన్ను ప్రేమించువాడు, నన్ను ప్రేమించువాడు నాతండ్రి వలన ప్రేమించబడును. నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందునని చెప్పెను".

దీనిని గూర్చి దేవుని ప్రవక్త ఏమి చెప్పాడో విందాము: "అపొస్తులులు కాకయే తాము అపోస్తులులమని చెప్పుకొనువారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటి వనియు నేనెరుగుదును. (ప్రకటన 2:2-3). ఓ, అది ఒక మొండిమాట (వాంగ్మూలము). "అపొస్తులులు అని పిలువబడువారిని నీవు పరిక్షించివి". అది ఏమైనా ఊహాతీతమైనదా? అపోస్తులులు అను పిలువబడువారిని పరీక్షించుటకు ప్రజలకు ఏమి హక్కు వున్నది? మరియు వారు వారిని ఎలా పరీక్షించారు? అది ఇక్కడ గలతీ 1:8.

"మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక".

అసలైన మూల వాక్యమును ప్రజలకు అందించినది అపోస్తులులే. ఆ అసలైన వాక్యము మారనేరదు, ఒక చుక్కగాని ఒక పొల్లుగాని. దేవుడు తనతో మాట్లాడి యుండెనని పౌలు ఎరిగియుండెను, కాబట్టి అతడు ఇలా అన్నాడు, "నేను మరలా వచ్చి, మీకు మొదటగా (మూలవాక్యము) ఇచ్చిన ప్రత్యక్షతలో ఒక చిన్నమార్పుచేసి, రెండవ ప్రత్యక్షతను మరలా నేను మీకు ఇచ్చుటకు ప్రయత్నించినట్లైతే, నేను కూడా శాపగ్రస్తుడను". మీరు చూడండి, ఆమొదటి ప్రత్యక్షత నిజమైనదని పౌలుకు తెలుసు. దేవుడు మొదట ఒక ప్రత్యక్షతను ఇచ్చి, మరలా రెండవ ప్రత్యక్షతను ఇవ్వలేదు. ఆయన అలాగు చేసినట్లైతే, ఆయన తన మనస్సును మార్చుకొన్నాడు. ఆయన ప్రత్యక్షతను ఇచ్చి మరియు దానికి అదే ప్రత్యక్షత కొనసాగింపును కలుపును, ఏదెను తోటలో స్త్రీ సంతానమును ఆయన వాగ్దానము చేసినట్లుగానే, మరియు తరువాత ఆవిత్తనము అబ్రహాము ద్వారా రావలయునని నిర్ణయించెను, మరియు తరువాత అది అదే వంశావళి గుండా దావీదు ద్వారా వచ్చునని చెప్పెను. కాని అది అదే ప్రత్యక్షతయైయున్నది. అది ప్రజలకు కేవలము ఎక్కువ గ్రహింపును ఇచ్చి వారు దానిని అందుకొనుటకు సహాయపడెను.

కాని దేవుని వాక్యము మారదు. బయలు పరచబడిన రీతిగానే ఖచ్చితముగా విత్తనము వచ్చెను. హల్లెలూయ, ఆ అబద్ధ అపొస్తులులు ఏమి చేయుచుండిరో చూడండి. వారు తమ సొంత వాక్యముతో వచ్చారు. పౌలు భోదించిన విధముగా ఆవాక్యమును ఎఫెసులోని విశ్వాసులు ఎరిగియుండిరి. పౌలు వారిమీద చేతులుంచుట ద్వారా వారు సమృద్ధియైన పరిశుద్ధాత్మ ద్వారా నింపబడిరి. వారు ఆ అబద్ధపు అపోస్తులులను చూసి వారి ముఖము మీదే ఇలా అన్నారు, "మీరు పౌలు చెప్పినట్లుగా చెప్పుటలేదు, అందుచేత మీరు అబద్ధికులు". ఓ, అది నా హృదయమును అగ్నితో మండించుచున్నది. వాక్యము నొద్దకు తిరిగి రండి!.

సంఘము కూడా అసలైన దాని నుండి ప్రక్కకు తొలగిపోయినది. ఆమె సంకరముగా మారినది. ఆది, నామకార్ధపు సంఘమే సంకరముగా మారినది. ప్రజలంటారు, "నేను ఒక బాప్టిష్టును". అది నుండి అది ఆ విధముగా లేదు. "నేను ఒక మెథడిష్టును". ఆది నుండి అది ఆవిధముగా లేదు. తిన్నని వాక్యమునకు బదులుగా, ఆత్మతో నింపబడిన మనుషుల ద్వారా, ఆత్మ నడుపుదల ద్వారా ప్రత్యక్షత ద్వారా నడుపబడుటకు బదులుగా, వారు ఆచారములను, సొంత నియమములను, చదువుకొన్న మనుషుల యొక్క చదువుకొన్న ఊహలను కలిగియుండిరి. ప్రత్యక్షత యొక్క స్థానమును చతువు (నేర్చుకొనుట) తీసుకొన్నది. పరిశుద్ధాత్మ యొక్క ధారాళమైన స్తుతికి మారుగా దాని స్థానము మానవ ప్రణాళిక తీసుకొన్నది. ఆది నుండి అలాగునలేదు. విత్తనమంతయూ పూర్తిగా మారిపోయినది. ఇప్పుడు అది సంకరము చేయబడిన సంఘముగా మారినది. (1).

ఇప్పుడు వారు ఏమి చేశారు? వారు దానిని ఎరుగకుండిరి. ఈదినమున మనుషులు అజ్ఞానముగా నడుచుచున్నారు. అది సత్యమని వారికి తెలియదు. అది ఏదో ఒక విధమైన వాదమని అనుకొంటారు. "ప్రత్యక్షత యొక్క ఆత్మలోనికి వెళ్ళుటకు వారు తగినంతగా క్రిందికి లోతుగా త్రవ్వరు. వారు తగినంతగా ప్రార్ధించరు. వారు తగినంత తగినంతగా దేవుని పిలువరు. వారు దానిని తేలికగా తీసుకొంటారు. ఓ, మంచిది, అది దేవుడని నేను నమ్ముతాను. నిశ్చయముగా, దయ్యము కూడా దానినే నమ్ముచున్నది. కొందరు నమ్ముచున్నామని చెప్పుదానికంటే ఎక్కువగానే దయ్యము నమ్ముచున్నది. దయ్యము దానిని నమ్ముచూ వణుకుచున్నది. (యాకోబు 2:19). ప్రజలు దానిని నమ్మి ముందుకు సాగుతారు, కాని దయ్యము దానికి తీర్పు వచ్చుచున్నదని ఎరిగినవాడై వణుకుచున్నాడు. మరియు ప్రజలు దానిని నమ్ముచున్నారు., కాని రాబోవుచున్న తీర్పును గూర్చి ఏమీ పట్టించుకొనుట లేదు. (2).

ఒకసారి యేసు తన శిష్యులను అడిగాడు, "నేను ఎవరని మనుషులు చెప్పుకొను చున్నారు"?

కొందరన్నారు, "నీవు ఒక ప్రవక్తవు". కొందరన్నారు, "నీవు తిరిగి లేచిన ప్రవక్తలలో

ఒకడవు", మరియు "నీవు మోషేవు", లేక "ఏలీయావు", లేక మరెవరవో, "నేను మిమ్మును ఎరుగుతాను, మీరు ఏమంటారు" అన్నాడు. అప్పుడు పేతురు అన్నారు, "నీవు సజీవుడవైన దేవుని కుమారుడవని క్రీస్తువు", (మత్తయి 16:13-20).

ఆయనన్నారు. "సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, సీమోను బర్ యోనా కుమారుడు), నరులు నీకు ఈసంగతిని నీకు బయలుపరచలేదు. నీవు ఒక పుస్తకములో దానిని నేర్చుకొనలేదు, లేక ఒక సిద్ధాంతములో నీవు దానిని నేర్చుకొనలేదు, లేక ఒక-పట్టీలో దానిని నీవు నేర్చుకోలేదు. పరలోకమందున్న నాతండ్రి దీనిని నీకు బయలుపరిచాడు". అక్కడే నిజమైన విశ్వాసియున్నాడు, వాక్యము యొక్క ఆత్మ సంబంధమైన ప్రత్యక్షత, చూశారా? ఇప్పుడు, పైకి...

"నీవు సీమోనువు, నేను ఎవరై యున్నాననే ప్రత్యక్షత బండమీద, నేను నా సంఘమును కడతాను, మరియు పాతాళ లోకద్వారములు దాని యెదట నిలువజాలవు" చూశారా?. ఆశ్చర్యము లేదు సీమోను అన్నాడు. "మేము ఎవరి యొద్దకు వెళ్ళగలము"?

యేసు వారి వైపు తిరిగి అన్నాడు, "మీరు కూడా వెళ్ళాలని అనుకొనుచున్నారా???..

వారన్నారు, "ప్రభువా, మేము ఎవరి వద్దకు వెళ్ళగలము. ఏలయనగా నీవే నిత్య జీవపు మాటలు కలిగియున్నావు. నీవు మాత్రమే. ఏలయనగా ఆయన నిత్య జీవపు మాటలు కలిగియుండుట కాదు కాని, ఆయన జీవ వాక్యమైయున్నాడు. చూశారా? ఆయనే జీవవాక్యమై యున్నాడు, మరియు సీమోను క్షుణ్ణముగా దానిని గుర్తించియున్నాడు. అతని నిరీక్షణను అదే నిలిపివుంచినది. కారణము ఆయన జీవించుచున్న వాక్యమని అతనికి బయలు పర్చబడినది. (యోహాను 6:60-71).

ఇప్పుడు, అతడు ఒక నిజమైన విశ్వాసి, పరిశుద్ధాత్మ, మరొక వ్యక్తి చేత తరమబడుట కాదు, మరొకద్వారా కాదు, కాని పరిశుద్ధాత్మయే స్వయముగా నీకు వాక్యమును బయలుపరిచినపుడు, నీవు వాక్యమును తేటగా చూస్తావు, వాక్యము ఋజువు చేయబడుట చూస్తావు, అప్పుడు దేవుని ఆత్మవచ్చి, ఆయుగపు వాక్యములోనికి వెళ్ళి, దానిని ప్రత్యక్షత పర్చును. (3),

మరొకసారి, పేతురు, "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవగు క్రీస్తువు" అని చెప్పినపుడు, ఇప్పుడు గమనించండి, 'సీమోను బర్‌యోనా నీవు ధన్యుడవు (దాని భావము. యోనా కుమారుడా) నీవు ధన్యుడవు, రక్తమాంసములు దీనిని నీకు బయలు పరచలేదు కాని. (ఏదో స్కూలులో నీవు దానిని నేర్చుకొనలేదు). పరలోకమందున్న నా తండ్రియే నీకు దానిని బయలు పరిచాడు". గమనిచండి, ఆయన అతనితో ఏమన్నాడు. "ఈబండ మీద"... అది పేతురై యున్నాడు. అతడు ముందుగా నిర్ణయించబడిన దేవుని విత్తనము,

ఈవెలుగును స్వీకరించి దేవుని రాజ్యపు తాళపుచెవులు ఇవ్వబడినవాడు. "యేసుక్రీస్తు ఎవరైయున్నారనే ప్రత్యక్షతాబండ మీద..ఆయన సంపూర్ణముగా ప్రత్యక్షపర్చబడిన దేవుడు. "ఈబండమీద.... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మకాదు, మరియు రెండవ వ్యక్తి కాదు... "ఈబండమీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దానిని ఎన్నడూ కదిలించలేవు. ఎన్నడు దానిని జయించలేవు. ఈబండ మీద నా సంఘమును కట్టుదును." యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత..

చూడు. నీలోని క్రీస్తు ప్రత్యక్షత యొక్క జీవిత కేంద్రముగా తన్ను చేసుకొనును. చూశారా? నీలోని క్రీస్తు జీవము, ప్రత్యక్షత యొక్క కేంద్రముగా ఆయనను చేస్తుంది. బైబిలులోని క్రీస్తు, బైబిలును సంపూర్ణమైన ప్రత్యక్షతగా చేయును. నీలోని క్రీస్తు, ఆమొత్తమునకు నిన్ను సంపూర్ణమైన క్రీస్తు ప్రత్యక్షతగా చేయును (కొలస్సీ 1:26–20, కొలస్సీ 2:1–3), చూశారా, దేవుడు ఏమి చేయుటకు ప్రయత్నించుచున్నాడో. (4).

ఇప్పుడు దానిగూర్చి భిన్నమైన వాదములన్నివి. రోము ప్రజలు, అనగా కాథలిక్కులు అంటారు, "ఆయన పేతురు మీద కట్టాడు", చూశారా, అది నిజమైతే, పేతురు అవమాన కరముగా వెనుకకు జారిపోయాడు (లూకా 22:54–62) కాబట్టి, అదికాదు, అది, నిశ్చయముగా అది పేతురు మీద కట్టబడలేదు. పెట్రా అనగా చిన్నరాయి. మరియు ప్రొటెస్టెంట్స్ వారు అంటారు, అది, "యేసుక్రీస్తు తన మీద తాను కట్టుకొన్నాడు". బేధముగా వుంచుటకాదు, కాని వారితో నేను విభేధిస్తాను. ఆయన వాటిలో దేని మీద కట్టలేదు.

ఆయన ఏమైయున్నాడు అనే ప్రత్యక్షత మీద ఆయన సంఘమును కట్టియున్నాడు. జ్ఞానము ద్వారా కాదు! పుస్తకములలో దానిని నీవు నేర్చుకొనలేదు. సంఘములో చేరుటద్వారా నీవు దానిని నేర్చుకొనలేదు. నీవు దానిని షాపులలో నేర్చుకొనలేదు. నీవు వాటిలో దానిని నేర్చుకొనలేదు! కాని పరిశుద్ధాత్మయే స్వయముగా యేసుక్రీస్తును నీ పాతాళలోకద్వారములు దాని కొరకే, దానితో నీ దాహమును తృప్తి పర్చుకొనుము, మంచిది, మనము దానిని తప్పక కనుగొందాము. (5).

అప్పుడు క్రొత్త జన్మ అనగా ఏమిటి? మీరంటారు, "మంచిది బ్రదర్ బ్రెన్హాం, క్రొత్త జన్మ అనగా ఏమిటి?" యేసుక్రీస్తు నీకు వ్యక్తిగతముగా ఇచ్చు ప్రత్యక్షతయే నూతనజన్మ. ఆమేన్ చూశారా? నీవు సంఘములో చేరుట కాదు, కరచాలనము చేయుటకాదు, నీవు భిన్నమైన దానిని చేశావు. నీవు ఒక సిద్ధాంతమును చదివావు. ఒక ఆజ్ఞలపట్టీ ప్రకారము నేను జీవిస్తానని నీవు వాగ్దానము చేశావు. కాని క్రీస్తుబైబిలు.. ఆయన నీకు బయలు పర్చబడిన వాక్యమై యున్నాడు. ఎవరు ఏమి చేసినప్పటికీ లెక్కలేదు, ఏమి జరిగినప్పటికి లెక్కలేదు, అది క్రీస్తైయున్నాడు. పాస్టర్లు, యాజకుడు, అది ఏమైనప్పటికి... అది నీలోని క్రీస్తు. సంఘము నిర్మించబడినది అప్రత్యక్షత మీదనే..

మీరంటారు, "మంచిది, నేను ఒక లూథరను, "నేను ఒక బాప్టిస్టును". నేను ఒక ప్రెస్బిటేరియను". అది దేవునికి కనీసము ఏమి అర్థమివ్వదు, కనీసము నీ చిటికెడు వ్రేలంత కూడా అర్థమివ్వదు. ఏమిటది? అది క్రీస్తు నీకు బయలు పర్చబడటం, మరియు ఆయన వాక్యమైయున్నాడు. వాక్యము బయలుపర్చబడినపుడు, అది దానికై అది తెలియజేసుకొంటుంది. చూశారా? అది యేసుక్రీస్తు కొరకైన దేవుని ఉద్దేశ్యము, తన్ను తాను బయలు పర్చుకొనుట, తన సొంత నియమములను తీసుకొని మరియు తన సొంత నియమముల ద్వారా జీవించి, తన నియమమును మరణము ద్వారా నెరవేర్చుటయే (రోమా 8:1-4). క్రీస్తు, శరీరములోని పాపమునకు తీర్పు తీర్చుటకు, దేవుడు శరీరములో చనిపోయాడు. తన కొరకు ఒక మహిమ కరమైన వధువును తెచ్చుటకు, తిరిగి ఆమెను విమోచించి, ఆమె దేవుని వాక్యమును మాత్రమే నమ్ముతుంది. మానవుని తెలివిగల ఆలోచనల నిమిత్తము అవ్వచేసినట్లుగా, ఆమె దానిని ఏలదు. (ఆది 3:1-7). మీరు దానిని చూశారా?

అది క్రీస్తు ఉద్దేశ్యకమైయున్నది. అది దేవుని ఉద్దేశ్యము. క్రొత్త జన్మ దీనిని బయలుపర్చును. ఒక మనిషి నేను తిరిగి జన్మించియున్నానని చెప్పుకొనుచూ, ఈదినము యొక్క క్రీస్తువాగ్దానములను, మరొక యుగమునకు చెందినవని, క్రీస్తును ఈనాటి వాడుగా కాక, నిన్నటి వాడుగా చేస్తే, అప్పుడు ఆమనిషి లేక ఆవ్యక్తి సాతాను యొక్క మోసములో యుండి యున్నాడు. మరియు ఆమనిషి, దానిని నమ్ముచున్నానని చెప్పినపుడు, అది దానికై అది అతని ద్వారా ప్రత్యక్ష పర్చబడినపుడు... మార్కు 16:17-18లో యేసు అన్నాడు". నమ్మిన వారి వలన ఈసూచక క్రియలు కనబడును, దయ్యములను వెళ్ళగొట్టుట, భాషలతో మాట్లాడుట, ఈ వరముల యొక్క గొప్ప ప్రత్యక్షతలు వారిని వెంబడించును, వారు దానిని చేయుదురు చేయవచ్చును అని కాదు, వారు తప్పక చేయవలసియున్నది. భూమ్యాకాశములు గతించునుగాని, ఆయన మాటలెన్నడును గతించవు (మత్తయి 24:35).

అతడు తెలివిగలవాడైనా, లేక అ, ఆలు రానివాడైనా సరే, ఆవ్యక్తిలో క్రీస్తే స్వయముగా తన్ను తాను ప్రత్యక్షపర్చుకొనుచున్నాడు. ఆపొస్తులలో సగము మందికి అ,ఆలు రావు. అది నిజము. కాని వారు క్రీస్తును ఎరిగియున్నారు. (6)

ఆయనను ఎరుగుటయే నిత్యజీవము, ఆవ్యక్తిని, అనగా క్రీస్తును స్వయముగా ఎరుగుట, పోల్చుటకాదు, అది దేవుడు తన సంఘమును నిర్మించే ప్రత్యక్షతైయున్నది. మరియు అదే సంఘము పై మనము విశ్వాసము ఒక దైవిక ప్రత్యక్షతయై యున్నది. చూశారా? విశ్వాసము ఒక దైవిక ప్రత్యక్షతయైయున్నది. మంచిది. అప్పుడు సమస్తమును ప్రత్యక్షత మీదనే నిర్మించబడియున్నది. మరియు అది నీకు బయలు పరచబడినట్లైతే.. యేసు అన్నాడు- "తండ్రీ, ఆకాశమునకు భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును

వివేకులకును ఈసంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలు పరచినావని నిన్ను స్తుతించుచున్నాను''. (మత్తయి 11:25), చూశారా? అదంతయు అక్కడ నిర్మింపబడియున్నది, నీవు ఆవ్యక్తిని ఎరుగవలసియున్నది. (7).

ఏదో వాక్యమును ఎరుగుట ద్వారా అది నీకు ఇవ్వదు. ఏదో దానిని ఎరుగుటను బట్టి, అది నీకు నిత్య జీవమునియ్యదు. బైబిలు చెప్పినది, ఆయనను ఎరుగుటయే, "ఆయనను ఎరుగుటయే నిత్యజీవము". ఆయన వాక్యమును ఎరుగుట కాదు, ఆయనను ఎరుగుట (యోహాను 17:3), (8) ఏదో ఒక వేదాంత కళాశాల నుండి వారు వచ్చిన వారని ఎరిగి, వారు ఎన్నడూ పేతురు మరియు యోహాను మాటవినలేదు. ఆధ్వారము దగ్గర ఆకుంటి వానిని వారు బాగుచేసినపుడు, వారు క్రీస్తుతో యుండియున్నారని గమనించిన వారైవారు వారి మాటలు వినిరి. వారు క్రీస్తుతో యుండి యున్నారని వారు ఎరిగియుండిరి (అ॥కా॥ 4:13-22).

నూతన జన్మ అనగా క్రీస్తు, ఒక ప్రత్యక్షతైయున్నది. దేవుడు ఈగొప్ప మర్మమును నీకు బయలు పరచియున్నాడు, అదే క్రొత్త జన్మయైయున్నది (1పేతురు 1:22-23). ప్రత్యక్షత పరిపూర్ణమైన పొందికగా, అక్కడ ఉన్నప్పుడు, ఇప్పుడు, ఈ గుంప అంతయు ఒక్కటిగా సమకూర్చబడినపుడు, మీరు ఏమి చేయబోవుచున్నారు, ఆయన చేసిన అవే కార్యముల ద్వారా, దేవుడు దానిని అదే చర్య ద్వారా వాక్యమును బయలుపర్చుచూ, వాక్యమును ప్రత్యక్షపర్చుచున్నాడు? ఓ, సంఘము కేవలము దాని స్థానమును గుర్తించినట్లైతే, ఒక దినమున అది, ఎత్తబడుటకు వెళ్ళిపోతుంది, అది ఏమైయున్నది, అది ఎరిగినపుడు,

ఇప్పుడు గమనించండి, నీవంటావు, "బ్రదర్ బ్రెన్హాం, అది అది కాదు..." ఓ అవును, అది అవును, అది కూడా. అది సత్యమైయున్నది.

మీరు గమనించారా? పౌలు ఎన్నడూ భౌతికముగా యేసును ఎరిగియుండలేదు. పౌలు, ఆయనను ఎన్నడూ ఎరిగియుండలేదు. పౌలు ఆయనను తెలిసికొనిన ఒకే ఒక మార్గము, ప్రత్యక్షత ద్వారా, ఒక దర్శనము ద్వారా, అది నిజమేనా? (గలతీ 1:11-24), పేతురు ఎరిగియున్నట్లుగానే, పౌలు కూడా యేసును ఒక ప్రత్యక్షత ద్వారా ఎరిగియుండెను.

పేతురు ఆయనను శరీరములో చూసి యుండెను కాని శరీరము ద్వారా ఆయనను ఎరిగియుండలేదు. కారణము యేసు ఆరీతిగా చెప్పాడు. "రక్తమాంసములు నీకు దానిని బయలు పర్చలేదు. కనీసము నా సొంత జీవితము దానిని నీకు బయలు పర్చలేదు. కాని పరలోకమందున్న నా తండ్రి దీనిని నీకు బయలు పరిచెను". శరీరము ఆయనను ఎరుగలేదు. శరీరము ద్వారా పేతురు ఆయనను ఎరుగలేదు.

మనుషులు ఆయనతో నడిచారు, మరియు ఆయనను తాకారు, మరియు సమస్తము

చేశారు. పౌలు అపొస్తులులు కలిగియున్న దానికంటే కొంత గొప్ప దానిని కలిగియుండెను. చూశారా? వారన్నారు, " మంచిది. పౌలు నీకు తెలుసా? నీకంటే ఎక్కువ ప్రత్యక్షత మాకున్నది. మేము ఆయనతో నడిచాము. ఒకసారి చేపలు పట్టుటకు వెళ్ళినపుడు, ఆయన నాతో మాట్లాడుట విన్నాను. ఆయన పడవలో నాతో పాటు కూర్చొన్నాడు. ఈస్థలములో చేపలు పట్టుము, అని ఆయన నాకు చెప్పిన తరువాత, అక్కడ మాకు ఎక్కువ చేపలు దొరికాయి. మేము దానిని చేశాము. చూశావా, ఈ కార్యములు ఆయన చేయుట మేము చూశాము".

కాని ఆయన చనిపోయి, సమాధిచేయబడి, తిరిగి లేచిన తరువాత పౌలు ఆయనను చూశాడు, ఇశ్రాయేలును నడిపిన అదే అగ్ని స్థంబము ద్వారా ఆయన తన్ను తాను బయలు పర్చుకొన్నాడని పౌలు ఎరిగియుండెను. పౌలు, ఒక యూదుడైయుండి, ఆయన నిన్న, నేడు నిరంతము ఏకరీతిగా వున్నవాడని, ఇదివరకు వున్న దేవుడనే బయలుపాటు చూచి యుండనిదే, ఆయనను "ప్రభువా" అని ఎన్నడూ పిలిచియుండే వాడు కాదు. ఆయన అన్నారు "పౌలు". మరొక మాటలో నిన్న ఉండిన అదే దేవుడను, ఈరోజు వున్నాను, అదే వెలుగులో నేను ఇక్కడ వున్నాను. మండుచున్న పొదలో మోషే మాట్లాడి యున్న అగ్నిస్తంబము". ఆశ్చర్యము లేదు హెబ్రీ పత్రికలో అతడు ధర్మశాస్త్రము నుండి కృపను వేరు చేయగలిగెను. అతడు అగ్ని స్థంబమును కలుసుకొనెను. ఆయనన్నాడు, "నేను నీవు హింసించుచున్న యేసును". (అ.కా. 9:1-20).

పౌలు ప్రత్యక్షత ద్వారా మాత్రమే ఆయనను ఎరిగియుండెను. పేతురు ప్రత్యక్షత ద్వారా ఆయనను ఎరిగియుండెను. అతడు ఆయనతో నడిచాడు, ఆయనతో మాట్లాడాడు. అందుచేత, ఈ వాక్యమును నీవు స్థాపించుకొనుము... ఇప్పుడు, ఆయన వాక్యమైయున్నాడని నేను చెప్పాను. ఇప్పుడు ఒక పండితుడు కూర్చొని దానిని చదివి చివరకు, అతడు దానిని కోరినట్లుగా ఏవిధముగా నైన నీమనసును ముడివేయగలదు. కారణము అతడు చురుకైనవాడు, తెలివిగలవాడు. ఒక కాథలిక్కు యాజకుడిని తీసుకొండి, లేక అటువంటి ఒక నిజమైన తర్ఫీదు పొందిన ఒక పండితుడుని బైబిలులో తీసుకోండి, సోదరుడా ఒక బాప్టిస్టు లేక ఒక ప్రెస్బిటేరియన్ లేక మరెవరినో తీసుకోండి, నీకు ఏమీ తెలియదని నీవు ఆలోచించేటట్లు అతడు చేస్తారు. చూశారా? అది సంభాషణవరముగా వచ్చినపుడు.... ఎందుకని? చూడండి? కారణము శరీరములో అతడు ఆయనను ఎరిగియున్నాడు (వాక్యములో),

కాని ఒక ప్రత్యక్షత ద్వారా నీవు ఆయనను ఎరిగినపుడు మాత్రమే నీవు రక్షించబడి యున్నావు. నేను ఇలా తీసుకుంటే... నేను ప్రెస్బిటేరియన్ సిద్ధాంతమును తీసుకొని, పెంతికొస్తువారైన మీకు ఏమీ తెలియదని మిమ్మును ముడివేయగలను... నేను బాప్టిస్టు సిద్ధాంతమును తీసుకొని, మీకు 10 లక్షల సార్లు ఏమియు తెలియదని పెంతికొస్తువారికి చూపగలను. అది నిజము. కాని అది అది అది కాదు, అది ఆయన సంఘము కాదు,

అది ఆయన సంఘము కాదు. ఆయన స్వయముగా బయలుపర్చినదే ఆయన సంఘము (ఆమెన్. మీరు దానిని చూడగలరా?) ఆయన దేవుడని వాక్యము ద్వారా దానికై అది బయలు పర్చుకొన్నది.

మీరు, "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ", అని ఎలా చెప్పి దానిలో బాప్తిస్మము ఇయ్యగలరు? అన్యులు. నిజము. బైబిలులో ఒక్క లేఖనము కూడా లేనపుడు, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను బిరుదులలో ఏఒక్కరూ ఎన్నడూ బాప్తిస్మము పొందనపుడు, నీవు ఏవిధముగా ఆయన వాక్యమైయున్నాడని, నేను ఆయనను ఎరిగియున్నానని చెప్పగలవు?.

మరియు "యేసు మాత్రమే" అని చెప్పు మీరు, బాప్తిస్మములో "యేసు మాత్రమే" అని కేవలము ఉపయోగించుచున్నారు, నాకు వ్యక్తిగతముగా 5 గురు "యేసులతో" పరిచయమున్నది. మీరు చూశారా? మీ సంఘశాఖలు మిమ్మును దేనిలోనికి నడుపుచున్నదో? అది చీకటైయున్నది. కయ్యీను యొక్క బయలుపాటు, రక్తమునకు బదులుగా అతడుపండ్లు తెచ్చాడు. కాని ప్రత్యక్షత రక్తము ద్వారా వచ్చినది, యేసుక్రీస్తు ద్వారా, ఆయన దేవుని రక్తమైయున్నాడు, మరియ గర్భములో సృజించబడిన రక్తము.

పౌలు ప్రత్యక్షత ద్వారా ఆయనను ఎరిగి యుండెను. ఈరోజు ఆరీతిగానే నీవు ఆయనను తెలుసుకొనగలవు. నీవు ఆయనను తెలుసుకొనే మార్గము అది ఒక్కటే. "నేను మెథడిస్టును" అనుట కాదు. దాని భావము సున్నా. "నేను బాప్టిష్టును" దాని భావము సున్నా. "నేను కాథలిక్కు" దాని భావము సున్నా. కాని ప్రత్యక్షత ద్వారా దేవుడు వాక్యమును నీకు బయలుపర్చియున్నాడు. ఆయన వాక్యమైయున్నాడు, మరియు ఆయన వాక్యము, అది బయలు పర్చబడియున్నదని నీకు ఎలా తెలియును? అది దానికై అది జీవించుచూ, దానికై అది. నీ ద్వారా వ్యక్తపర్చుకొనును. ఓ.

సంఘములు దీర్ఘముగా ఈప్రత్యక్షతను పోగొట్టుకొనియున్నవి. అది నిజము. సత్యము యొక్క ప్రత్యక్షతను మర్చిపోయియున్నారు. వారు తెలివితోకూడిన వర్తమానమును అంగీకరించిరి. తెలివిగలవారు, సంఘసభ్యత్వము, వాక్య సత్యము యొక్క ప్రత్యక్షతకు బదులుగా జ్ఞానమును తీసుకొనిరి.

నీలో బయలుపర్చబడిన క్రొత్త జన్మ యేసుక్రీస్తైయున్నాడు, ఆయన తన మాటలను వ్యక్తపర్చుటకు, నీలో ఆయన ఆధిక్యతను కలిగియున్నాడు. ఈచివరిదినములకు ఆయన వాగ్దానము చేసిన దేనినైనా, ఆయనపని చేయుచున్నట్లుగా, ఆయన దానిని తన శరీరము ద్వారా నెరవేర్చును. ఆమెన్. అది ఖచ్చితముగా దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షతయైయున్నది. గమనించండి. మంచిది, క్రీస్తు దినములలో వలె యున్నది... ఈక్రీస్తు యొక్క ప్రత్యక్షతను దేవుడి తాళపుచెవిని కలిగియున్నాడు. మీరు దానిని నమ్ముతారా? వేదాంతపాఠశాలలో ఎన్నడూ దానిని కనుగొనలేవు. యేసు ఆరీతిగా

చెప్పాడు. (మీరు దానిని ఇప్పుడు చదువగోరినచో) మత్తయి 11:25 మరియు 27వ వచనములో చదవండి". తండ్రీ, ఆకాశమునకు భూమికిని ప్రభువా, నీజ్ఞానులకును వివేకులకును ఈసంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరిచినావని నిన్ను స్తుతించుచున్నాను".

ఆకారణముచేత, అక్కడ ఏస్కూలు లేదు, వేదాంతపండితుడు, బైబిలు యొక్క ఉపదేశము లేదు, ఏస్కూలులో కూడా దాని గురించి ఏమియు తెలియదు. దాని గూర్చివారు ఏమియు ఎరుగలేరు. దానిగూర్చి ఏమైనను ఎరుగుట వారికి అసాధ్యము. ఎన్నికైన పండితులకు వారి జ్ఞానేంద్రియలకు సహితము దేవుడు దానిని దాచిపెట్టెను. క్రీస్తువారికి బయలుపర్చబడుట, అది ఒక వ్యక్తికి సంబందించినది, అది క్రీస్తుతో ఆ వ్యక్తికి వ్యక్తిగతమైన విషయము. "ఆయన నాకు బయలు పర్చబడియున్నాడని", చెప్పినట్లయితే, అది బైబిలులో క్రీస్తు ఉత్పత్తి చేసిన జీవము (అదే జీవము ఆయనలో ఉన్నది) దానికై అది నీలో ఉత్తత్తి చేయని ఎడల, అప్పుడు నీవు నీవు తప్పు ప్రత్యక్షతను కలిగియున్నావు.

ఒక గుమ్మడికాయలోని జీవమును తీసుకొని, ఒక బెర్రిపండుచెట్టులోనికి దానిని ఎక్కించినట్లయితే, అది గుమ్మడి కాయలే కాస్తుంది. "మీరు వారి ఫలములవలన వారిని తెలుసుకొందురు". (మత్తయి 7:16-20). అది ఖచ్చితముగా నిజము. ఒక ద్రాక్షచెట్టును మీరు వేసినపుడు, అది దాని మొదటి కొమ్మలో ద్రాక్షకాయలు కాచి, దాని రెండవ కొమ్మ నిమ్మకాయలు, తరువాత కొమ్మ బెర్రిపండ్లు తరువాత కొమ్మ ఆపిల్ పండ్లు కాసినట్లైతే, అక్కడ ఏదోరకమైన అంటుకట్టబడిన వ్యవహారమైయున్నది, అందుచేతనే అది తన సొంతజీవమును కలిగియున్నది (యోహాను 15:17).

ప్రతిసంఘశాఖ దాని సొంతజీవమును ఫలిస్తుంది. కాని అసలైన ద్రాక్షావల్లి ఎన్నడైనా మరొక కొమ్మను వేసినట్లయితే, అది మొదటిసారి కాచినట్లుగా మరలా ద్రాక్షపండ్లను కాయును. అలాగుననే క్రీస్తు జీవము ఎన్నడైనా విశ్వాసులనబడే మరొక శరీరములో కొమ్మ వేసినట్లయితే, అది మొదట కాసిన ఫలములను ఫలిస్తుంది, వారు మరొక అపొస్తులలకార్యమును వారి వెనుక వ్రాస్తారు, నీవు దానినుండి దూరముగా వెళ్ళలేవు. అది నీలోని క్రీస్తుజీవమైయున్నది. పరిశుద్ధాత్మ ద్వారా స్వయముగా నీలోనికి జీవము ఎక్కించబడినది, నీద్వారా ఆజీవము జీవించుచున్నది.

గమనించండి, దేవుడే స్వయముగా దాని తాళపుచెవిని కలిగియున్నాడు. ఏవేదాంతపండితుడు నీకు దానిని చెప్పలేదు. అది తెలియబడలేదు. అది వారినుండి దాచబడియున్నది. దాని గూర్చివారికి ఏమియు తెలియదు అలాగే పాఠశాలలు... "మంచిది", మీరంటారు, నాకు పి.హెచ్. ఎల్.ఎల్.డి. పట్టా వున్నది. "నీవు కేవలము, నిన్ను... అది నాకు మరియు దేవునికి, మరియు ఏనిజమైన విశ్వాసికైనా ఎలా ఉ

ందంటే, నీవు అంత ఎక్కువగా దేవుని నుండి దూరమై పడిపోయావు. విద్య ద్వారా దేవుడు తెలియబడడు, వివరించబడుట ద్వారా ఆయన తెలియబడదు.

దేవుడు సామాన్యతలో మరియు యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత ద్వారా, బహు మొరటు వ్యక్తిలో ఆయన తెలియబడును. చూశారా? మీవేదాంతము కాదు, అది యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షతయైయున్నది". ఈబండ మీద నాసంఘమును కట్టుదును". ఏ ఇతర బండలు అంగీకరించబడవు. యే ఇతర సంగతులు అంగీకరించబడవు, రోమాబండ అనునది ఏదియులేదు, ప్రొటెస్టెంటు బండ అనునది ఏదియులేదు, ఏస్కూలు లేదు, ఏదియులేదు, ఖచ్చితముగా యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత క్రొత్తజన్మలో వున్నది. ఆయన దానిలోనికి పుట్టియున్నాడు, మరియు తన సొంత జీవమును నీలోనికి ఎక్కించును, నీజీవము వెళ్ళిపోయినది (కొలస్సీ 3:1-4), మరియు క్రీస్తు జీవము దానికై అది నీలో ప్రాధాన్యతను పొంది ప్రజలకు ప్రతిబింబించుచున్నది (కొలస్సీ 1:8), అప్పుడు అదే జీవమును, అవే కార్యములను మరియు అద్భుతములను సూచక క్రియలను, ఆయన చేసిన వాటినే నీద్వారా చేయును. దానికి బయట మిగిలినదంతయూ ఏమాత్రము పిలువబడలేదు.

గమనించండి, దేవుని యొక్క గొప్ప ప్రత్యక్షత విప్పబడుచున్నది. ఈప్రత్యక్షత లేనందువలననే, మనమధ్య ఎన్నో గుంపులున్నవి మరియు ఎంతో వెక్కిరింతగా ఉన్నది, ఎంతో వర్గపోరాటమున్నది, కారణము ప్రజలకు ప్రత్యక్షత లేకపోవుటవలన, చూశారా, వారికి ప్రత్యక్షత కొరతగా ఉన్నది, బోధకులు (9).

అవిధేయులైన పిల్లలననగా భావము... "అవిధేయత" అనగా "తిరుగుబాటు". దానిని నేను డిక్షనరీలో తప్పక చూశాను. తిరుగుబాటు, దేనిమీద తిరుగుబాటు? బయలుపర్చబడిన దేవుని వాక్యము మీద, హేబేలుకు బయలుపర్చబడిన ప్రత్యక్షత మీద కయీను తిరుగుబాటు చేసినట్లుగా, అది నీతియైయున్నది, దేవుడు ఋజువుచేసెను.... మరియు కయీను దాని మీద ఎదురుతిరిగి తన తమ్ముని చంపివేసెను. అలాగే పరిసయ్యులు దేవుని వాక్యము ఏమైయుండెనో అను తమసొంత జ్ఞానమును బట్టి, ఎన్నుకొనబడిన మనుషులు ఆ దినమునకు ఋజువుచేయబడిన దేవుని వాక్యము మీద తిరుగుబాటు చేసి (యేసు క్రీస్తును చంపిరి. అది నిజము? అవిధేయులైన పిల్లలనగా వారే, దేవుని వాక్యమునకు వ్యతిరేఖముగా తిరుగుబాటు. ఇప్పుడు, వారు ఎక్కడవున్నారో చూడండి? "ఓ అద్భుతములు చేయు దినములు గతించిపోయినవి, యేసుక్రీస్తు ఏకరీతిగా లేడు... పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనునది ఏదియులేదు. అది అంతా బుద్ధిహీనత". తిరుగుబాటు, వారు రెండు విషయములను చెప్పనవసరములేదు, ఒకటి చెపితే చాలును, అది అంతే. అక్కడే అది తిరుగుబాటు, "నీకు కన్నులు లేవని, నీకు చెవులు లేవని ''వారు చెప్పలేరు''. (1 కొరింథీ 12:16-20), నీవు పూర్తిశరీరమును తీసికొనవలసియున్నది, పూర్తివాక్యము(10),

కాని తరువాత, ఈచివరిదినములలో రక్తములో కడుగబడిన వారిని బయటకు తెస్తానని దేవుడు చెప్పాడు. మరియు వారిని బయటకు తెస్తానని దేవుడు చెప్పాడు.

మరియు వారు అక్కడ ఉండుటకు ముందు నిర్ణయించబడినవారు. వారు అక్కడ ఉండవలసియున్నది. దేవుడు ఆరీతిగా చెప్పాడు, అది బయలుపర్చబడుతుంది.... మలాకీ 4:5-6) ఆయన ఏమిచేయునని చెప్పాడో, నేను అదే గురుతైయున్నాను తిరిగి పునరుద్ధరించుట. ఆయన ప్రత్యక్షతను తెచ్చును.

ఆయన ఏమిచేస్తాడు. మలాకీ 4ప్రకారము తండ్రుల విశ్వాసమును తిరిగి పిల్లలకు తెచ్చును చూశారా? అది నిజము- అదే కార్యములను తెచ్చుట, అది అగ్నిస్తంభమును దృశ్యములోనికి తెచ్చుట, అవే గురుతులు, అవే అద్భుతములు, అదేయేసు, ఆయ ఒకేరీతిగా వున్నాడని. చెప్పుట, ఆయన ఒకేరీతిగాయున్నాడని భోదించుట, ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగాయున్నాడని ఋజువుచేయుట.

"నేను తిరిగి పునరుద్ధరిస్తాను", అని ప్రభువు చెప్పియున్నాడు. "ఆ సంవత్సరముల అన్నియూ..."(యోవేలు 2:25-27). ఏమిటి?" అద్భుతములన్నిటిని మరియు సూచకక్రియలన్ని నీవారు మర్చిపోయారు. నేను తిన్నగా వాటిని తిరిగి అసలైన చెట్టుకు తెస్తాను. మరియు దానిని నేను పునరుద్ధరిస్తాను". అని ప్రభువు చెప్పెను. ఆప్రవక్త ఋజువుచేయబడిన ప్రవక్త. ఆయన మాటలు నెరవేరవలసియున్నవి. ఆమెన్.

అన్నియుగములలో యుండినట్లుగా, పరిశుద్ధాత్మయే క్రీస్తుయొక్క దైవిక ప్రత్యక్షతను బయలుపర్చువాడైయున్నాడు. గుర్తుంచుకోండి... అన్నియుగములలో ? "ఆ అద్భుతములన్నిటిని మరియు సూచకక్రియటన్నిటినీ వారు మర్చిపోయారు. నేను తిన్నగా వాటిని తిరిగి అసలైన చెట్టుకు తెస్తాను. మరియు దానిని నేను పునరుద్ధరిస్తాను". అని ప్రభువు చెప్పెను. ఆప్రవక్త ఋజువుచేయబడని ప్రవక్త. ఆయన మాటలు నెరవేరవలసి యున్నవి. ఆమెన్.

అన్నియుగములలో యుండినట్లుగా, పరిశుద్ధాత్మయే క్రీస్తుయొక్క దైవిక ప్రత్యక్షతను బయలుపర్చు వాడైయున్నాడు. గుర్తుంచుకోండి.. అన్నియుగములలో? దేవుని వాక్యము ఎవరి యొద్దకు వచ్చింది? ప్రవక్త యొద్దకే. అది నిజము. అది నిజమేనా? మొదటిగా ప్రవక్త ఋజువుచేయబడిన ప్రవక్త. ఆయన మాటలు నెరవేరవలసియున్నవి. ఆమెన్.

అన్నియుగములలో యుండినట్లుగా, పరిశుద్ధాత్మయే క్రీస్తుయొక్క దైవిక ప్రత్యక్షతను బయలుపర్చువాడైయున్నాడు. గుర్తుంచుకోండి.. అన్నియుగములలో? దేవుని వాక్యము ఎవరి యొద్దకు వచ్చింది? ప్రవక్త యొద్దకే. అది నిజము. అది నిజమేనా? మొదటగా ప్రవక్తఋజువు చేయబడవలసియున్నది. అతడు ఒక ప్రవక్తయై యున్నాడని చెప్పినందువలన, అతడు చెప్పిన ప్రతిమాట ప్రతిసారి ఖచ్చితముగా నెరవేరినందువలన, సమస్తమును మీరప్పుడు ముందుకు వెళ్ళనివ్వండి. చూశారా? అది... ప్రభువు యొక్క వాక్యము పరిశుద్ధాత్మ ద్వారానే వచ్చినది. బైబిలు చెప్పినది", మనుషులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపించబడినవారై దేవుని మూలముగా పలికిరి". (2 పేతురు 1:20-21). (11).

దానియేలు 12:9-10 లో ఆయన అన్నాడు, "అంత్యదినములలో బుద్ధిమంతులు

ఈసంగతులను గ్రహించెదరు”? అది వారికి ఇవ్వబడియున్నది.

వివేకమిచ్చు ఆత్మ సంఘములోనికి వచ్చి, పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షతద్వారా, సంఘమును లోనికితెచ్చి, మనము ఏదినమున జీవించుచున్నామో బయలుపరచి, సంఘమునకు తెలియజేయును. (ఎఫెసీ 1:15-23), గబ్రియేలు దూత దానియేలు యొద్దకు వచ్చినట్లుగానే (దానియేలు 10:12). ఈచివరి దినములలో పరిశుద్ధాత్మ సంఘములోనికి వచ్చి, ఈగొప్ప రహస్యములను బయలుపర్చును. మీరు ఇప్పుడు దానిని గ్రహించగలరా? (12)

***References:***


1. సంఘ కాల పుస్తకం. పేజి. 123, 83.
2. నేరారోపకారి. (జశీశ్రీ. 2. చీశీ. 19) పేజి. 13.
3. మూడు రకముల విశ్వాసులు, పేజి. 9.
4. క్రీస్తే విశ్వాసుల యొక్క మర్మము. 9.
5. దాహము, పేజి. 43. పేరా. 150-151.
6. క్రీస్తు దేవుడు బయము పరచిన మర్మము, పేజి. 36-37.
7. దాహము, పేజి. 18
8. అయ్యా, మేము యేసును చూచెదము. పేజి. 22.
9. క్రీస్తుదేవుడు బయలు పరచిన మర్మము, పేజి. 37-40,43-45.
10. ఈ చెప్పయుగపు దేవుడు, (జరీశ్రీ. 4. చీజీ. 9) పేరా, 168.
11. క్రీస్తు దేవుడు బయలు పరచిన మర్మము, పేజి. 49.
12. దానియేలు డెబ్బది వారములు, పేరా, 68.



Translated by: PASTOR. DANIEL KATTUPALLI

KUNTAMUKKALA, KRISHNARAY AP, INDIA